స్కెచ్:

# దాగిన అగాధాలు

పేవ్‌మెంట్ మీద విసవిస నడిచిపోతున్న రవణ తన కెదురుగా వస్తున్న ఓ నడివయసు కాషాయ వస్త్రధారిని చూసి ఛటుక్కున ఆగిపోయాడు. అతను పరధ్యానంగా ఎటో చూస్తూ నడుస్తున్నాడు. కాళ్ళకు తొడుక్కున్న కిర్ర చెప్పులు టక టక మంటున్నాయ్. ఏదో తనలో తాను గొణుక్కుంటున్నాడు కూడా. ఎక్కడో చూసిన ముఖమైనా గుర్తుపట్టటం కష్టమైంది రవణకు.

'సత్యనారాయణమూర్తిగారూ!' అన్నాడతన్ని గుర్తుపట్టగలిగినందుకు సంతోషిస్తూ. మూర్తికూడా ఛటుక్కున ఆగిపోయి 'ఓహో! రవణగారూ! ఎక్కడికెడుతున్నారు?' అవడిగి నవ్వాడు. అతని నవ్వులో విషాద ఛాయలు కనిపించాయి. మాటలు కూడా శిథిలమై భూమిలో దాక్కున్న కట్టడంలోంచి వచ్చినట్టున్నాటు.

'చాలా మారిపోయారు. గుర్తుపట్టలేకపోయాను సుమండీ...ఇక్కడుంటున్నారా? మనూరొదిలేసి ఎంతకాలమైంది?' అనడిగాడు రవణ.

రవణ కళ్ళల్లో, ఏమూలనో నీటి జీరలు ఛాయగా కనిపించాయి.

'అవూరొదిలేసి రెండేళ్ళైంది. నాకో ఊరేమిటి? ఎక్కడ ఇన్ని మెతుకులు దొరికితే అక్కడ తిష్ఠవేయటమే! చేతిలో విద్యవుండి ప్రయోజనం లేకపోయింది. అందుకూ బాధపడుతున్నా. అడుక్కునే వాడికీ, నాకూ తేడా కనిపించటంలేదు... చూడండి! మొన్న నే మా గ్కాటు దగ్గర జోస్యం చెబుతున్నా. ఎవడో చదువుకుంటున్న కుర్రాడు చెయ్యి చూపించి 'నా పరీక్ష ఏమౌతుం'దన్నాడు. బాగా పరీక్షించి పోతుందన్నాను. ఇక చూస్కోండి! పొగలాగ లేచిపోయాడు. వాడూ మరో నలుగురూ కలిసి తన్నటానికి సిద్ధమయ్యారు. పరీక్ష ప్యాసవుతుందంటే అన్నీ కోతలంటారు ..'

ఇంతా అనేసి ఫక్కున నవ్వేశాడు మూర్తి. కానతనికంఠం బొంగురుపోవటం రవణ కనుక్కున్నాడు. జోస్యంచెప్పేశక్తి అతనికున్నదీ లేందీ రవణకు బాగా తెలుసు. ఇదంతా నటనని, మూర్తిని ఏనాడో చాకలి బట్టలుతికినట్టు ఉతికేస్తారని అతనికి తెలుసు.

'ఈపని మానుకుని మరోపన్లోకి పోకూడదూ?' అంతకంటె ఏమనటానికీ తోచలేదు.

'అన్నీ అయిపోయాయి. నా బతుకంతా ఇలాగైపోయింది. నన్నిలా ఉండనివ్వండి బాబూ!'

'మీ పూర్వ చరిత్ర నాకు చెప్పారు కారు. నేను కనీసం వందసార్లయినా అడిగుంటాను...'

ఆమాటలని నాలిక్కరచుకున్నాడు రవణ.

'పోనిద్దురూ! పాతవన్నీ ఎందుకు?'

'నా చెయ్యి చూద్దురూ!' అని రవణ చెయ్యిచాచాడు. నిజానికి ఆ అసందర్భపు

ఆర్. యం. చిదంబరం

పేలాపన - భట్రాజు పొగడ్తలు విందామని కాదు. ఏదో సాయం చేద్దామని. 'ఇదుగో ...ఈ డబ్బులు తీసుకోండి' అనిస్తే మూర్తి బాధపడతాడని రవణకు తెలుసు.

'ఎన్నిసార్లు చూడమంటారు? ... నీ చేతిలో రేఖలు నాట్యం చేస్తున్నాయంటే నమ్మ. ఇకముందు మీ బతుకంతా బంగారంలా వుంటుంది. ప్రమోషన్‌కూడా అవుతుంది' అన్నాడు తీక్షణంగా చేతిని చూస్తూ.

ఆఖరిమాటకు రవణకు నవ్వొచ్చింది. ఆ క్రితంరోజే అతని వుద్యోగం వూడిపోయింది! ఇంకేం ప్రమోషన్!

దగ్గరుంటే ఒక్కపావలా ఇచ్చేశాడు. వృథాగా పావలాను వెచ్చించినందుకు అంతరాత్మతో ఘర్షణ పడవలసి వున్నప్పటికీ మూర్తిమీది జాలి భవిష్యత్తును మరపింపచేసింది.

'మీదయ ఉండబట్టే ఇలా వున్నాను. సెలవు' అని నమస్కరించి మూర్తి వెళ్ళిపోయాడు.

రవణ ఆలోచిస్తూ నడక సాగించాడు. ఎదురుగా మరో కాషాయవస్త్రధారి వస్తున్నాడు. ఎవ్వరినీ దమ్మిడీ అడక్కుండా గంట వాయించుకుంటూ పోతున్నాడు.

'సరదాకి షికారెడుతున్నాడేమో! లేకపోతే ఎవడినీ దమ్మిడీ అడగడే! అడక్కపోతే అమ్మన్నా పెటదు. దయ తలిచి మెడకు కట్టుకున్న డబ్బాలో తృణమో పణమో పడేయాలని గామోలు అతని అభిప్రాయం' అనుకున్నాడు రవణ. గంటల గణగణ దగ్గరైంది. వెళ్ళిపోయింది. అతని పండుటాకులాంటి ముఖం వణికిపోతోంది. చూసి జాలిపడ్డాడు.

కాని జాలి చేయగలిగిం దేముంది?

సాధువులంటే రవణ కరికాలిమంట. మిషన్‌గన్ పుచ్చుకుని అందర్నీ కాల్చి చంపాలనేవాడు. కాని కొన్ని చిత్ర సంఘటనలు అతని స్థిరాభిప్రాయాన్ని పెనుగాలి మహావృక్షాన్ని కదలించినట్టు కదల్చి పారేసింది. అనుకోకుండా సత్యనారాయణమూర్తి తటస్థపడ్డాడు. సానుభూతిని ప్రవహింపజేశాడు. రెండేళ్ళకిందట.

రవణ మరోవూళ్ళో వుండేవాడు. ఓనాడు షికారెడుతుంటే మర్రిచెట్టుకింద జనం మూగున్నారు. ఏ మోళీ యన్నానేమోనని జనాన్ని తోసుకుని వెళ్ళాడు. ఓ సాధువు మఠం వేసుక్కూర్చున్నాడు. మూడో, నాలుగో రుద్రాక్షమాలలు వేసుకున్నాడు. వీభూతి రాసుకుని అపర సాంబశివుడిలాగున్నాడు. చుట్టూ ఏవో జ్యోతిష గ్రంథాలు హస్తరేఖల్ని చూపుతూ వోపటం!

'జ్యోతిషము చెప్పబడును. చేతికి ఒక్కబేడ మాత్రమే!' అని అట్టమీద రాసుంది.

అతనెవరికో జ్యోతిషం చెబుతున్నాడు. చుట్టూ మూగిన జనం వింత చూస్తూ జోస్యంమీద విమర్శలు పారేస్తున్నారు.

'మీ దశ ఇప్పుడేం బాగాలేదు. నానా అగచాట్లూ పడుతున్నారు. మీబతుకు బరువుగా గడుస్తోంది. మీకు మంచిదశరావటానికీ ఇంకా రెండేళ్ళు పోవాలి. కోర్టు వ్యవహారాలు ఇప్పట్లో తెమలవు. అన్ని పనులకూ మీ కవరోధాలు కలుగుతున్నాయి. ఇన్ని కష్టాలు ఒక్కసారిగా వచ్చిపడ్డాయి కనుక మీరు వెంటనే ప్రాయశ్చిత్తం చేసు

కోటం మంచిది. లేకపోతే బాధలు మరీ ఎక్కువై మనశ్శాంతి లేకుండా పోతుంది. ఏమంటారు ?'

చాలా గంభీరంగా పలికాడు. నిజానిజాల సంగతటుంచి ఎవర్నీ లెక్క చేయకుండా అంత ధైర్యంగా చెప్పినందుకు అతనికో బహుమాన మివ్వా లనిపించింది రమణకు.

'ప్రాయశ్చిత్తానికి ఏం చేయాలి?' అని ప్రశ్నించాడు జ్యోతిషం చెప్పించుకుంటున్న వాడు. 'కుంకం ..పూలు...అరటిపళ్ళు - అన్నీ కొని పూజచెయ్యాలి. ఆ క్రమమంతా రాసిస్తాను. అర్థరూపాయివ్వండి.' అన్నాడు జోస్యుడు. అవ్యక్తి మాట్లాడకుంటా వెళ్ళిపోయాడు.

బెల్లం చుట్టూ మూగిన చీమల్ని తప్పించుకుంటూ మరొకడు వచ్చి చేయి సమర్పించుకుని చెయ్యి చాచాడు. సాధువు ఇందాకటి పాఠమే కొంచెం మార్చి వల్లించాడు. యథాప్రకారంగా అతన్నికూడా ప్రాయశ్చిత్తం చేసుకోమన్నాడు.

ఇదంతా నటనని తెలిసిపోయింది! ఈ సంగతి సాధువుకు కూడా తెలిసుండాలి మరి. అతను సర్రున లేచాడు.

'హారి నీజోస్యం తగలేయా! నిక్షేపంలా వుంటే ఆ పీడ వుంది—ఈ పీడవుందని జోస్యం చెప్తావా? ముందు నీపీడ విరగడవ్వాలి. కోర్టు వ్యవహారాలు లేందే ఉన్నాయంటావు...నా చేయి ఇలా పడేయ్!' అన్నాడు.

మొదట్లో జ్యోతిష్కుడు ఏదో సణిగాడు కాని పరిస్థితులు ఎదురుతిరుగుతున్నాయని భయపడి చేయి కాసు తిరిగిచ్చేశాడు. ఈ పగటిమోసాన్ని చూశాక, ఇంతకుముందు జ్యోతిషం చెప్పించుకున్న పెద్దలు కొందరు 'మా డబ్బులు మాకు తిరిగిచ్చేయ్!' అని కల్లెర్ర చేశారు.

'మీరంతా అబద్ధం ఆడుతున్నారు. ఈయ నొక్కడి విషయంలో నా జోస్యం ఫలించలేదు. అంతే! మీ కందరకూ ఉన్నదున్నట్టు చెప్పాను. అన్యాయంగా నన్ను జడిపిస్తున్నారు. నే నివ్వను' అనరిచాడు జ్యోతిష్కుడు.

'వెధవని నాలుగు తన్నండి. వెధవ జోస్యం కీడూనూ!' అన్నారెవరో. జ్యోతిష్కుడి తలమీద గట్టిగా దెబ్బ పడింది.

'బాబూ! నేను ఈ వూరివాణ్ణే. ఇదంతా పొట్టకోసం. కోటివిద్యలు కూటికోసం. మీ కాళ్ళకు దండాలు. నష్టం చేయకండి. నా జీవితం భస్మమైపోతుంది. ఇంకెవ్వరూ నా దగ్గరకురారు.. నన్నొదిలేయండి' అని మొత్తుకున్నాడు.



"చాలా మారిపోయావు. గుర్తుపట్టలేక పోయాను సుమా!"

ఇదంతా చూస్తున్న రమణకు కళ్ళనీళ్ళ పర్యంతం జరిగింది. తనకు తెలియకుండా ఏదో శక్తి ఆవహించింది. ఛటుక్కున ముందుకుదూకి ఆ అభాగ్యుణ్ణి విడిపించాడు.

'మీకు మతుల్లేవూ? అమాయకుడు, లోకువగా దొరికాడుకదా అని తంతున్నారా? ఇలాంటి మోసాలెన్ని జరగటం లేదు? పేపర్లో ప్రకటనలు చూసి రూపాయలు తగలేసి మీ అదృష్టాన్ని కొనుక్కుంటారా! అదంతా నిజమయింది! ఇది కాకపోయింది! అమెరికానుంచి దిగాను. జ్యోతిషం చెబుతాను. అని సూటూ బూటూ వేసుకున్న వాడు బోర్డు తగిలిస్తే వెళ్ళి ఎన్ని పేలాపనలు పేలినా అడిగినదంతా ఇచ్చుకుని మక్కెన పేనుల్లా తిర్గొస్తారు...ఇదంతా కూటికోసం. నన్నొదిలేయండి అని మొత్తుకున్నా మీకు దయ లేదన్నమాట!'

రమణ తనకు తెలియకుండా అరిచాడు. సాధువుల్ని, వాళ్ళ జీవితాల్ని విషంలా

ఏంచేత అతను తనకు తెలియకుండా ఇతని కోసం అరిచాడు. బాబూ, దర్పం చెయ్యని వాడి గతింతే గావాలనుకున్నాడు.

ఊరంతా నవ్వుకుంటూ చెదిరిపోయింది. కొందరు 'ఇద్దరూ ఒకటే' అన్నారు. కొంద రతని మాట నిజమన్నారు. ఆ జ్యోతిష్కుడు కృతజ్ఞత చెబుతుంటే వినిపించుకోకుండా చరచర నడిచి వెళ్ళిపోయాడు. భిన్న భావాలు పాలసముద్రపు నుడిగుండంలో కెరటాల్లా కొట్టుకున్నాయి.

ఆరాత్రే రవణ తను అద్దెకుంటూన్న ఇంటియజమాన్ని ఆసాధువుగురించడిగాడు. అత లొకప్పుడు సంసారేనట. ఆతని పెళ్లాం మరోడితో లేచిపోయిందట. ఆరేళ్ళ కుర్రాడు అనాథగా మిగిలితే బర్రున చీకటిలా పరుగెడుతున్న కారొకటి ఆకుర్రాణ్ణి మింగేసిందట. మనసు విరిగి ఇలా బతుకుతున్నాడట. అతన్ని గురించి కొందరికి తెలిసినకథ ఇది. అయితే ఈకథ పైకి రాటానికి కారకు లెవరో ఎవరికీ తెలియదు.

అతని పేరు సత్యనారాయణమూర్తి.

'అత నిల్లెక్కడ?' అనడిగాడు రవణ ఇంటాయన్ని.

'రైలు స్టేషను దగ్గర పాకలో ఉంటున్నాడు. అతనిబతు కెందుకోగాని మాకు బోధపడదు' అని తుబుక్కున వుమ్మేశాడు ఇంటాయన.

రవణ కెందుకో అతన్ని కలుసుకోవాలనిపించింది. ఇలాంటి వ్యక్తులు ప్రతిచోటా ప్రతీక్షణం కనిపిస్తూంటారు. కాని వారి జీవితాల వెనకవున్న అగాధాల్ని తెలుసుకోట మెలాగ? మనసులు విరిగి బతుకుల్ని బండరాతికేసి కొట్టుకున్న వాళ్లను రవణ బాగా ఎరుగును. అందర్నీ తలచుకుని జాలిపడటానికి టైము చాలదు. పాత గాయాల్ని మాపుకోటానికి ఇదో మత్తుమందు.

మరునా డుదయమే రవణ అతనుంటున్న గుడిసెకు వెళ్ళాడు. అతనింటోవున్నాడని రుజువుచేసుకున్నాక తలుపుదగ్గర కెళ్ళాడు.

రిజిష్టరు నెం. 1905    తంతి: "Republic"

# గొప్ప బహుమతులు

## మీరు ఒక బహుమతి తప్పక గెలువండి!

### అన్నియు గ్యారంటీ బహుమతులు:-

ప్రతి ఆల్ కరెక్టుకు రు. 4000/-
ప్రతి మొదటి రెండు వరుసలు కరెక్టుకు ,, 1000/-
ప్రతి మొదటి ఒక వరుస కరెక్టుకు ,, 100/-
ప్రతి మొదటి రెండు నెంబర్లు కరెక్టుకు ,, 20/-

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

3 నుండి 17 వరకు గల అంకెలను యీగళ్ళలో నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఏటు కూడినా 38 వచ్చునట్లు వేయాలి. ఒక అంకె ఒకేమారు వాడాలి.

**ఆఖరు పోస్టింగ్ తేది 3-12-53 ఫలితములు : 11-12-53**

ఒక ఎంట్రీకి ప్రవేశరుసుము : రు. 1/- 4 ఎంట్రీలకు రు. 3/-
16 ఎంట్రీల పెట్టుకు రు. 10.

గత పోటీ ఫలితం

| | | | |
|---|---|---|---|
| 8 | 2 | 11 | 13 |
| 16 | 10 | 5 | 3 |
| 1 | 7 | 12 | 14 |
| 9 | 15 | 6 | 4 |

మొత్తము 34

రూల్సు : పై రేటుప్రకారం ఫీజు పంపుతూ, తెల్ల కాగితముపై యెన్ని యెంట్రీలైనా పంపవచ్చును. ఎంట్రీల వెంట మనియార్డరు రశీదుగాని, పోస్టల్ ఆర్డరుగాని, బ్యాంకి డ్రాఫ్టుగాని, జతపర్చవలెను. "మీరట్" లోని ఒక గొప్పబ్యాంకిలో డిపాజిటు చేయబడిన సీల్డు సొల్యూషనుతో సరిపోలిననే, సొల్యూషనుగాని లేక వరుసలుగాని క్రమముగా ఉన్నదని తెలిసికొనవలెను. సొల్యూషనులో ఇంగ్లీషు అంకెలే వాడండి. ఉత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయాలి. ఫలితములు త్వరగా తెలుసుకొనవలెనన్న, స్వంత అడ్రసుగల స్టాంపు కవరు ఎంట్రీలతో కూడా పంపండి. మేనేజరు తీర్మానము ఆఖరు, చట్టబద్ధమైనది. మీ ఎంట్రీలు ఫీజుతో పంపవలసిన అడ్రసు.

**LIBERTY CONCERNS Regd., (A M), P. B. 86, Sadar, MEERUT (U P)**

“ఇదుగో సిగరెట్టు తీసుకోండి.”

“వద్దండీ. అలవాటైతే మానడం కష్టం.”

“ఏమీ కష్టంలేదు. ఇప్పటికి నేను చాలసార్లు మానేశాను.”

-ఎమ్. వెంకటేశ్వరరావు-గుంటూరు.

లోపలనుంచి సన్నటి ఏడుపు వినవచ్చింది. రవణలో భయం మొలకెత్తింది.

పావుగంటపోయాక కాని ఆ ఏడుపు తగ్గలేదు. రవణ తలుపుసందులోంచి చూశాడు. ఆ జ్యోతిష్కుడే కూర్చుని ఏడుస్తున్నాడు. రవణ ఆశ్చర్యంలో దాక్కుండిపోయాడు. గడచిన జీవితాన్ని తలచుకు నేడుస్తున్నాడా? వర్తమాన జీవితపు కంపు భరించలేక ఏడుస్తున్నాడా?

'లోప లెవరూ లేరూ?' నెమ్మదిగా అడిగాడు రవణ.

ఐదునిమిషాలు నిశ్శబ్దం. ఏడు పాగిపోయింది.

'ఎవరు?...' అంటూ సత్యనారాయణమూర్తి తలుపు తీశాడు.

'మీరా...రండి...రండి...అద్దెకోసమేమో ననుకున్నా. మీ దయ లేకపోతే వీపు విమానంమోత మోగేది!' అన్నాడు నవ్వుతూ. రవణ లోపలకు పోయి కూర్చున్నాడు. చెత్తాచెదారం అంతా గది నలంకరించింది. ఎండిపోయిన అన్నం ఓ కుండలో వుంది. అల్యూమినియం గిన్నెలో చీమలు పట్టిన బుజ్జగుంది. ఇందాకటి ఏడుపంతా ఏమైందో! కళ్ళు మాత్రం ఎర్ర రంగు పూసుకున్నట్టున్నాయ్. మూర్తి రవణ పేరు తెలుసుకున్నాడు.

'ఈ ఇంటికి అద్దెంత?' అనడిగాడు.

'అర్ధ రూపాయ్!...కా వది రావటం కూడా బాధగానే ఉంది. నాదగ్గర విద్య ఉంది. కా నెవడూ మెచ్చుకోడు. మహత్తర శక్తులు సంపాదించటానికి ఉపాసనా క్రమ మొకటుంది. నలభై రోజులు భూగృహంలో వుండాలి...కాని భూగృహాలు కట్టించి వసతు లేర్పరిచే దాత లెవరు?...' అని సమాధానం చెప్పాడు మూర్తి.

'ఇందాకా ఎందు కేడుస్తున్నారు?'

'అబ్బే! ఏడవటం లేదే!' అన్నాడు మూర్తి ఆశ్చర్యం నటిస్తూ. రవణ చెయ్యి చాచి జ్యోతిషం చెప్పమన్నాడు. అత

నేవో వాగాడు. జరిగినదానికీ, అతను చెప్పినదానికీ ఏం సంబంధం లేదు. రవణ వినుకోక్క లేదు. కల్పించేయ్యలేదు.

'ఈ వృత్తి మానుకుని మరోపని చెయ్యకూడదూ?'

'అన్నీ విపోయాయి. నా బతుకిలాగ యింది. నన్నిలా ఉండనివ్వండి బాబూ!' అన్నాడు మూర్తి.

'మీరు జీవితంలో పెద్ద పాఠం తిన్నవారిలా కనిపిస్తున్నారు......మీ పూర్వచరిత్ర' అని పత్రికా విలేఖరిలా అడిగాడు.

'ఏముంది?......చిన్నతనంనుంచి ఇదే విద్య - నేను విరాగిని. నేనేం పాఠాలు తినలేదు. ఈ విద్య నెవరూ గుర్తించటం లేదు...'

మూర్తి కంఠంలో అబద్ధం నాట్యమాడుతోందనుకున్నాడు. అతనికో పావలా ఇచ్చేసి తిరిగి వచ్చేశాడు.

అదీ అతని తత్వం. తన విద్య నెవ్వరూ నమ్మరని తెలుసు. అయినా దాన్ని గురించే ప్రజలు పలుకుతాడు. అతన్ని తలుచుకుంటే రవణకు నవ్వొచ్చింది. అతన్ని బాగుచేయటానికి తను చేయగలిగిందేమీ లేదు. జాలిపడి ఒక్క అశ్రుకణం విడవగలడు. అంతే—

పీకలదాకా అశాంతిఉన్నా నవ్వుతున్నాడు. నవ్వాలి. నవ్వకపోతే తన నెవరు నమ్ముతారు? ఇలాగే నాటకమాడాలి. ఈ జానెడు పొట్ట నింపుకోవాలి. చావుదెబ్బలు తినాలి...మూర్తిని గురించి అందరూ అనుకునే కథ నిజమైనదయితే లేచిపోయిన పెళ్ళాం అతన్ని తలుచుకుని ఒక్క అశ్రుకణం విడిచినా చాలును.

తరువాత మూర్తిలో ఎన్నోసార్లు మాట్లాడాడు.

ఆలోచిస్తూ పరధ్యానంగా నడిచిపోతున్న రవణ తాను వెళ్ళదల్చుకున్న సత్యం ఎంపోరియమ్ దాటిపోయిందని తెలుసుకుని వెనక్కి మళ్ళాడు.

ఆనాడు మూర్తి ఇంతకంటె లావుగా ఉండేవాడు. ముఖంలో కొద్దిగా కళుండేది. కానిప్పుడదంతా పూర్తిగా నశించిపోయింది. చిక్కి శల్యమయిపోయాడు. మళ్ళీ ఆ పుస్తకాలు, ఆ అట్టపట్టుకుని తిరుగుతున్నాడు. చివరకు మూర్తేమవుతాడు?

ఆకలితో అన్నంలేక చచ్చిపోతాడు. లేకపోతే దొంగపనులుచేసి అబద్ధాలాడినందుకు ఎవరన్నా తంతే చచ్చిపోతాడు. ఏ కారుకిందన్నా పడొచ్చు. కాని ఆత్మహత్యమాత్రం చేసుకోడు.

ఇంక ఆలోచించ కూడదనుకున్నాడు రవణ.

'సాంబసదాశివా!...' అని పాడుకుంటూ మరో సన్యాసి బృందం వస్తోంది. వాళ్ళను తృణంపాటుచూస్తే పిచ్చిపిచ్చి ఆలోచనల్తో బుర్రకు శాంతివుండదని గబగబా నాలుగడుగులువేసి సత్యం ఎంపోరియంలో మాయమయ్యాడు.

★

నేడే

# మృదువైన మనోహర చర్మపు

రహస్యమును కనుక్కోండి

పాండ్స్ కోల్డ్ క్రీమ్‌తో మీ చర్మమును పరిశుభ్రం చేసికొనుడు . . . ప్రపంచమంతటా అందమైన స్త్రీలు సౌందర్య రక్షణకు దీనినే విశేషంగా వాడుచున్నారు. తేలికగానున్న యీ క్రీమ్‌లోనున్న విశేషమూలెలు చర్మములోనికి చొచ్చుకొనిపోయి దుమ్మును, మురికిని యింద్రజాలమువలె తొలగించి మీ చర్మమును మెత్తగా, నవనవగా అగపడునట్లు చేయును.

పాండ్స్ కోల్డ్ క్రీమ్ ఒక సీసాను నేడే కొనుడు.




పాండ్స్
కోల్డ్ క్రీమ్

రోజంతయు రక్షణకుగాను ప్రతి ఉదయమున పాండ్స్ వ్యానిషింగ్ క్రీమును వాడుడు. రాయగానే అదృశ్యమైపోవు యీ సౌందర్య సహకారిని వాడితే మీ చర్మమెంత మనోహరంగా అగపడునో మీరే గమనించగలరు:
దీనిమీద పౌడరును రాస్తే మీరు ఎంతో అందంగా అగపడుతారు. అసలు పాండ్స్ క్రీములనే గమనించి కొనుడు.

P. 6748